విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం : సరూర్ నగర్, కమల నగర్, నేతాజీ నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం పలుప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్ నగర్ డీఈ కె.కె.రామృష్ణ తెలిపారు. సరూర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వెంకటేశ్వర కాలనీ,సరూర్‌నగర్ మండల కార్యాలయం, చెరుకుతోట కాలనీ, హుడా కాలనీ, పోచమ్మ బా గ్, కుమ్మరి బస్తీ పరిసర ప్రాంతాలు. కమల నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటల వరకు స్వాతి రెసిడెన్సీ, సిండికెట్ బ్యాంక్ కాలనీ, కమల నగర్, వివేకానంద నగర్, క్రిష్ణా నగర్, నేతాజీ నగర్ ఫీడర్ పరిధిలో నేతాజీ న గర్, త్యాగరాయ నగర్, మతాలక్ష్మి న గర్, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలు.

కేంద్రబడ్జెట్ ..దళిత వ్యతిరేకం

హిమాయత్‌నగర్ : కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ తెలిపారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఎస్సీలు, ఎస్టీలు,బీసీలకు రావాల్సిన నిధులను తీసుకు రావడంలో విఫలం చెందారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దళితులకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. విద్య, ఉపాధి,పారిశ్రామిక రంగాల్లో దళితులను ప్రోత్సహించేందుకు నిధులు అవసరమని తెలిపారు.

ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బ్రహ్మయ్య

ఆర్కేపురం, ఫిబ్రవరి 2 : ఐఎన్‌టీయూసీ తెలంగాణ ఏపీ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దపూర బ్రహ్మయ్య నియమిత్తులయ్యారు. ఆదివారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శిగా ఎరగాని నాగన్నగౌడ్ నియామక పత్రాన్ని బ్రహ్మయ్యకు అందజేశారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డా.సంజీవ రెడ్డి, సెక్రటరీ ఆర్.డి.శేఖర్ జీ, సత్యజిత్, ఉపేందర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట : విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు, పించన్లు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని కోరారు. విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయించాలని, షాపులకు ఫ్రీ కరంట్ ఇవ్వాలని, పోలీసుల వేధింపులు లేకుండా చూడాలని డిమాండ్లతో సం ఘం నాయకులు తీర్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న ఘటనలను ముందే కాలజ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పిన విషయం గుర్తు చేశారు. కాలజ్ఞానాన్ని చదివితే జరుగుతున్నవి.. జరుగబోయేవి తెలుస్తాయన్నారు. విశ్వ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చి నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నియోజక వర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు, బడంగ్‌పేట మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, సంఘం నాయకులు జంగాచారి, నరేశ్‌చారి, వెంకటాచారి, భిక్షపతి చారి పాల్గొన్నారు.

ఇద్దరు కేంద్ర మంత్రులున్నా శూన్యం



కందుకూరు, ఫిబ్రవరి 2 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని అయినా.. ప్రయోజనం లేదని వాపోయారు. కేంద్రం రాష్ట్రానికి రిక్తహస్తం ఇచ్చిందని ఎద్దేవా చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నాకు వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణ, యాదయ్య, రాజు నాయక్, రవికుమార్, వెంకటేశ్ గౌడ్, ప్రవీణ్, శివ పాల్గొన్నారు.

తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసింది

ఎల్బీనగర్ : కేంద్రం తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు శివప్రకాశ్ అన్నారు. తెలంగాణ నుంచి బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలున్నా నిధుల కేటాయింపులో మాత్రం పట్టించుకోకుండా కేంద్రం వ్యవహరించిందన్నారు. తమకు అనుకూలంగా ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాలపై ఉన్న శ్రద్ధ తెలంగాణపై లేదని కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ నమ్మకాన్ని కొల్పోయిందన్నారు. తెలంగాణలో పాలిత కాంగ్రెస్‌పై ప్రజల్లో భ్రమలన్నీ తొలగిపోయాయని, వారిపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు.

ప్రయోజనం లేని కేంద్ర బడ్జెట్

మైలార్‌దేవ్‌పల్లి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజానీకానికి ఉపయోగకరంగా లేదని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తమకు కొ మ్ము కాసే వారికే బడ్జెట్‌లో పరోక్షంగా వెసులుబాటు కల్పించిందన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు వరాలు కురిపించి ఎ లేని రాష్ట్రాలపై వివక్ష చూపించిం దన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు నిధులు తీసుకు రావడంలో విఫలమయ్యారన్నారు.

హై టెన్షన్ వైర్లను తొలగించాలి

కందుకూరు : ప్రమాదంగా ఉన్న హై టెన్షన్ వైర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీశైలం, జాతీయ రహదారి కొత్తూరు వాగు వద్ద ఉన్న ఈ వైర్ల సమస్యను మూడేండ్లుగా అధికారులకు విన్నవిస్తున్న స్పందన లేదని నియోజకవర్గం వినియోగదారుల ఫోరం ఇన్‌చార్జి తాళ్ల అంజయ్య తెలిపారు. వైర్ల కింద టీ స్టాల్, వ్యాపార సముదాయాలున్నాయన్నారు. సమస్యను లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వివరించారు. విద్యుత్ అధికారులు స్పందించి వైర్లను పైకి ఎత్తాలని కోరుతున్నారు.

సంక్షేమ భవనాల నిర్మాణానికి కృషి

సంక్షేమ భవనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం : కాలనీల్లో అవకాశమున్న చోట సంక్షేమ భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. సాయి గణేశ్ కాలనీలో నూతనంగా నిర్మించిన సంక్షేమ భవనాన్ని ఆదివారం కార్పొరేటర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీకి సంక్షేమ భవనం ఉంటే ఉపయోగంగా ఉంటుందన్నారు. కాలనీకి సంబంధించిన అన్ని సమావేశాలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రతి కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రాజ నరసింహరాజ్, విజయ్, కరుణాకర్, ఆసిఫ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

చైతన్యపురి సాయినగర్ కాలనీ నూతన కార్యవర్గం

ఎల్బీనగర్ : చైతన్యపురి సాయినగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడుగా అరవింద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండోజు వేణుగోపాల్ చారి, సంయుక్త కార్యదర్శిగా భూకియా లక్ష్మి, కోశాధికారిగా గుప్త ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని కాలనీ పెద్దలు రాంచంద్రారెడ్డి, వాసుదేవ్, పరంధాములు, అరుణ్, సురేందర్‌రెడ్డి అభినందించారు.



నూతనంగా ఎన్నికైన కృష్ణానగర్ కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం ప్రతినిధులు

కృష్ణానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక

సైదాబాద్, ఫిబ్రవరి 2 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ ఫేస్ - 2 సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం కాలనీలో జరిగిన కాలనీ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సునీల్, సెక్రటరీగా గోల్డ్ శ్రీనువాస్, జాయింట్ సెక్రటరీగా యునూస్, ట్రెజరర్‌గా నర్సింహారెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీని అభివృద్ధి పథంలో నడిపించటానికి కృషి చేస్తామని, కాలనీవాసులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ

సురేశ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేశ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 2 : అనారోగ్యంతో బాధపడుతున్న నల్లకుంట డివిజన్ ఇందిరా నగర్ బస్తీ అధ్యక్షుడు ప్రకాశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేశ్‌లను ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పరామర్శించారు. ఉదయం వారి ఇండ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి గెలుసుకున్నారు. వీరు కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఇందిరానగర్ బస్తీ ప్రధాన కార్యదర్శి శంకర్‌గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించడంతో పాటు వైద్యానికి ఆర్థిక సాయం చేశారు.

ముదిరాజ్‌లను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పరి నారాయణ ముదిరాజ్

ఖైరతాబాద్ : ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ముదిరాజ్ సంఘం నాయకులు ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధి ఉప్పరి నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. ముదిరాజ్‌ల సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకుచ్చేందుకు గత నెల 18న గన్ పార్కు వద్ద ప్రారంభమైన ముదిరాజ్ చైతన్య బస్సు యాత్ర రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో పర్యటించిందని, సిద్దిపేటలో ముగిసిందన్నారు. సమావేశంలో బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, కోట్ల పుష్పలత, లావణ్య, రేణుక, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

దేశగతినే మార్చే విధంగా బడ్జెట్

సమావేశంలో మాట్లాడుతున్న బి.బి.ఆర్.వేణు

ఆర్కేపురం, ఫిబ్రవరి 2 : దేశగతినే మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి బి.బి.ఆర్.వేణు అన్నారు. ఆదివారం ఆర్కేపురంలో సమావేశంలో వేణు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని రూ.12 లక్షల వరకున్న మినహాయింపు విప్లవాత్మక నిర్ణయమని తెలిపారు. రాష్ట్రంలో 50లక్షల మందికిపైగా రైతులకు రుణం పొందే అవకాశం ఉందని కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గబోతున్నాయన్నారు. జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణ పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో గిట్టుబాటు ధర పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రాగుల కిరణ్ కుమార్, ముంత రాములు యాదవ్, రమేశ్‌గౌడ్ ఉన్నారు.

మూసీ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుంది



మూసారాంబాగ్ డివిజన్‌లో పర్యటిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్

మలక్‌పేట, ఫిబ్రవరి 2 : మూసీ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ అన్నారు. మూసీ నిర్వాసితులకు ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున 15 వేల కుటుంబాలకు సాయాన్ని అందిచేందుకు ప్రభుత్వం (పురపాలక శాఖ)రూ. 37.50 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన మూసారాంబాగ్‌లోని మూసీ పరీవాహక ప్రాంతంలో పర్యటించి నిర్వాసితులతో సమావేశమయ్యారు. టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మూసీ రివర్ బెడ్‌లో ఇండ్లు కోల్పోతున్న వారందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. బాపుఘాట్‌నుంచి పనులు ప్రారంభం కానున్నాయని, ఇండ్లు ఖాళీచేసే ఒక్కో కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఇవ్వనుందని తెలిపారు. మూసారాంబాగ్, పాతమలక్‌పేట, చాదర్‌ఘాట్ ప్రాంతాలో బాధితులందరికీ సాయం అందనుందన్నారు. రేపటి నుంచి సాయాన్ని బాధితులకు అందించనున్నారని, నిర్వాసితులందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లను వివిధ ప్రాంతాల్లో కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ షకీల్, కిషన్‌సింగ్, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్, చక్రపాణి, షాహిద్ పాల్గొన్నారు.

అబిడ్స్ : అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్)లో ఆదివారం సెలవు కావడంతో సందర్శకులు పోటెత్తారు. వివిధ స్టాళ్లలో జనసందోహం కనిపించింది.

వెల్ బేబీ షో...

నుమాయిష్‌లో వెల్ బేబీ షోని నిర్వహించారు. ఎగ్జిబిషన్ సొసైటీ, యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ షోలో మూడేండ్ల వరకు చిన్నారులకు ఆట పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యశోద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ లింగయ్య, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, సొసైటీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఎంసీ సభ్యులు డాక్టర్ మురళీ మోహన్, డాక్టర్ జీవన్, అడ్మిన్ డాక్టర్ శ్రీనివాస్, కన్వీనర్ డాక్టర్ ఎన్. సంజీవ్‌కుమార్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ మల్లేశ్వరి, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేశ్‌తో కలిసి విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు.

దోమల బెడద లేకుండా చర్యలు

మూసీలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బోయిని దర్శన్

జియాగూడ, ఫిబ్రవరి 2 : ప్రజలకు దోమల బెడద లేకుండా మూసీలో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. ఆదివారం ఎంటామాలజీ సిబ్బందితో కలిసి డివిజన్ పరిధిలోని పురానాపూల్ నుంచి కేశవస్వామినగర్ వరకు గల మూసీ నీటిలో పేరుకు పోయిన గుర్రపు డెక్కపు డెక్క తొలగింపు పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో కొంత కాలంగా దోమల వ్యాప్తి ఎక్కువగా ఉండడంతో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల కారణంగా నిత్యం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పరిశుభ్రత, గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపడుతున్నామన్నారు. డివిజన్‌ను ఆనుకుని మూసీనది ఉండడంతో దోమలు పెరుగుతున్నాయన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు కుడుతున్నాయన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలను చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్, శ్రీమతి గుండె క్రిష్ణవేణి భర్త గుండె శ్రీనివాస్, నివాసం: ఇం.నెం.1-83, లస్కర్ గూడ, వాటర్ ట్యాంక్ సమీపాన, హయత్‌నగర్ (మం), రంగారెడ్డి జిల్లా వారు రంగారెడ్డి జిల్లా, కుంట్లూర్ (గ్రామం) వద్ద గల, సర్వే నెం.161లో ప్లాట్ నెం.21, విస్తీర్ణం 155చ.గజాలు/129.5 చ.మీటర్లు, సరిహద్దులు: ఉత్తరం: 50 అ.రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.20, తూర్పు: ప్లాట్ నెం.22, పడమర: 30' వెడల్పు రోడ్ కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్ (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.13687/1994, తేది: 18.11.1994, ఎస్ఆర్ఓ హైదరాబాద్ ఈస్ట్ సమక్షంలో రిజిస్టర్ అయినది) 10.01.2025న కుంట్లూర్ నుండి హయత్‌నగర్‌కు ఆర్‌టిసి బస్‌లో ప్రయాణిస్తుండగా పోయినది. ఎంతవెతికినను సదరు డాక్యుమెంట్ దొరకలేదు.

అందువల్ల ఎవరికైనా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికినచో ఈ నోటీస్ తేదీనుండి 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించండి, లేనిచో సదరు ఆస్తిపై ఎలాంటి రుణభారాలు లేవని భావించబడును. పోయిన డాక్యుమెంట్స్‌ను ఉపయోగించి ఎవరేని వ్యక్తితో ఏదేని లావాదేవీ కుదుర్చుకున్నచో అది చెల్లదు, చట్టవిరుద్ధం మరియు నా క్లయింట్ బాధ్యత వహించరు మరియు నా క్లయింట్ ఏవిధంగానూ కట్టుబడి ఉండరు.

సం/- **ఎ.ప్రభాకర్ రావు,** అడ్వకేట్,
ప్లాట్ నెం.15/ఎ, ఇం.నెం.2-26/7, పాటిగూడ,
రాగన్నగూడ పోస్ట్, రంగారెడ్డి జిల్లా-501510,
ఫోన్: 7799557171/ 7989351366